క్లుప్తంగా

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



రుద్రూర్: కోటగిరి మండలంలోని కొత్తపల్లి, దేవునిగుట్ట తండాలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను తహసీల్దార్ గంగాధర్ పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లకు తావు లేకుండా సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. నిర్దేశిత సమయంలో సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. తహసీల్దార్ వెంట జీపీ సిబ్బంది ఉన్నారు.

మోకాన్‌పల్లిలో చర్చి ప్రారంభం



నవీపేట: మండలంలోని మోకన్‌పల్లిలో మిరియాల సురేశ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఇమ్మానియేల్ నూతనంగా నిర్మించిన చర్చిని మండలంలోని పాస్టర్లు, జిల్లా కేంద్రంలోని ముఖ్య ఉపాసకులు ప్రారంభించారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాజేశ్వర్, అహరోను, అనంతయ్య చౌదరి, జేకర్య ఆనంద్, పి ఏసుదాసు, సోలోమన్ జాషువా, జాన్సన్, సుధాకర్, బుర్ర లక్ష్మణ్, మోడీ థామస్, జార్జ్ మట్ట ప్రవీణ్, సంఘ సభ్యులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయిస్తా




మోర్తాడ్: షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన ఇంటి బాధితులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి అన్నారు. గురువారం భీమ్‌గల్ మండలం ఎంజీ తండా పరిధిలోని భూక్యా తండాకు చెందిన మోతీలాల్ ఇల్లు ఇటీవల దగ్ధం కాగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సాయం అందించేలా అధికారులను కోరుతామని చెప్పారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



రుద్రూర్: జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ ఫైనల్ పోటీల్లో కోటగిరి మైనారిటీ కళాశాల రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థి భూశేఖర్ మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ మహ్మద్ ముబీన్ తెలిపారు. కళాశాలలో ఎంపీసీ సెకండియర్ చదువుతున్న భూశేఖర్ జిల్లా స్థాయి రెజ్లింగ్‌లో ప్రథమ బహుమతి సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థి భూశేఖర్, పీడీ సంజయ్‌కుమార్‌ను ప్రిన్సిపాల్ అభినందించారు.

మహరాజ్ ఆశీస్సులు తీసుకున్న ఆర్టీవో



నందిపేట్: మండల కేంద్రంలోని కేదారీశ్వర ఆశ్రమంలో ఆర్మూర్ ఆర్టీవో వివేకానంద రెడ్డి ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగిరాములు మహరాజ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మహరాజ్ హాయనకు బొట్టుపెట్టి ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ధర్పల్లి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ మాలతి సూచించారు. మండలంలోని దమ్మన్నపేట్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం పరిశీలించారు. వంటగదిలోని సామగ్రిని పరిశీలించి పరిశుభ్రతను పాటించాలని సూచించారు. అనంతరం గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించి, తప్పిదాలు లేకుండా సర్వేను చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆర్‌ఐ రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

వరద మొరంపై గందరగోళం

- ఉచితంగా ఇవ్వాలంటున్న నాయకులు
- ఎలాంటి సర్క్యులర్ రాలేదంటున్న అధికారులు



వరద కాలువ నుంచి మొరం తవ్వుతున్న యంత్రం

బాల్కొండ: ఎస్సారెస్పీ నుంచి మిగులు జలాలను సద్వినియోగపర్చేందుకు అధికారులు గతంలో వరద కాలువను నిర్మించారు. ప్రస్తుతం ఈ వరద కాలువ మొరంపై గందరగోళం పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వంలో వరద కాలువ నుంచి మొరం తవ్వకాలు చేపట్టాలంటే టిప్పర్‌కు రూ. 1200 డీడీ రూపంలో ప్రభుత్వానికి చెల్లించి ప్రాజెక్ట్ అధికారుల అనుమతితో తరలించేవారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని రైతులకు, ఇంటి నిర్మాణాలు చేపట్టే వారికి పునాదుల కోసం ఉచితంగా సరఫరా చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కానీ బాల్కొండ మండల పరిధిలో ఉచితంపై వివాదం తలెత్తుతోంది. ఎవరికి ఉచితంగా కాకుండా గతంలో ఉన్న నిబంధనల ప్రకారమే అందించాలని అధికార పార్టీలోని కొందరు నాయకులు ప్రాజెక్ట్ అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో వరద కాలువ నుంచి మొరం తవ్వకాలు ఉచితంగా అందించాలా లేదా డీడీ చెల్లించి చేపట్టలా అర్థం కాక అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

పర్మిట్ రుసుం తగ్గించాలి

వరద కాలువ నుంచి మొరాన్ని ఉచితంగా రైతులకు ఇవ్వాలని ఉన్నత అధికారుల నుంచి ఇప్పటి వరకు ఎలాంటి సర్క్యులర్ రాలేదని ప్రాజెక్ట్ అధికారులు పేర్కొంటున్నారు. దీంతో నిబంధనల ప్రకారం డీడీ చెల్లించిన వారికే అనుమతులు ఇచ్చేలా ప్రయత్నం చేస్తున్నారు. దీంతో సమస్య జఠిలమవుతోంది. ఉచితంగా కాకుండా పర్మిట్ రుసుం తగ్గించేలా చర్యలు తీసుకుంటే సమస్య ఉండదని ప్రాజెక్ట్ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొరం ధర కంటే ఇరిగేషన్ పర్మిట్ ఫీజు అధికంగా ఉంది. రూ. 100 మొరం ఉంటే రూ. 80 పర్మిట్ ఫీజు ఉంది. దీంతో మొరం ఫిరం అవుతుంది.

వద్దంటున్న మైనింగ్

వరద కాలువ మొరం తవ్వకాలు మైనింగ్ శాఖకు అప్పగించాలని కొన్నాళ్లుగా ప్రాజెక్ట్ అధికారులు కోరుతున్నారు. కానీ మైనింగ్ శాఖలో సిబ్బంది లేదని తీసుకోవడానికి ముందుకు రావడం లేదు. దీంతో వరద మొరం పై పంచాయితీ సాగుతోంది. ఇకనైనా ప్రభుత్వం, పాలకులు స్పందించి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

వరద కాలువ నుంచి ఉచితంగా మొరం సరఫరా చేపట్టాలని ఇప్పటి వరకు ఎలాంటి సర్క్యులర్ రాలేదు. పర్మిట్ ఫీజును తగ్గించి అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

– చక్రపాణి, ఈఈ, ఎస్సారెస్పీ

అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు

మాక్లూర్: అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చూడాలని ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేపడుతున్న అధికారులకు ట్రైనీ కలెక్టర్ సంకెత్‌కుమార్ సూచించారు. మండల కేంద్రంలో అధికారులు చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ట్రైనీ కలెక్టర్ గురువారం పరిశీలించారు. మండల కేంద్రంలో జరుగుతున్న సర్వే తీరును తహసీల్దార్ శేఖర్‌తో కలిసి పరిశీలించారు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు వర్తించేలా సర్వే ఉండాలని పంచాయతీ కార్యదర్శి రాకేశ్‌కు సూచించారు. ఆయన వెంట ఆర్‌ఐ షఫీ ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్

నిలిచిన సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు



నిర్మాణంలో ఉన్న సమీకృత వెజిటేబుల్ మార్కెట్

బోధన్‌టౌన్: పట్టణంలోని శక్కర్‌నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సమీకృత వెజిటేబుల్ మార్కెట్ పనులు నిర్మాణ దశలోనే నిలిచాయి. గత ప్రభుత్వ హయాంలో పట్టణంలోని శక్కర్‌నగర్ కాలనీలో సమీకృత వెజిటేబుల్ మార్కెట్ నిర్మాణానికి గత ప్రభుత్వం రూ. 7.21 కోట్లు మంజూరు చేసింది. గత జనవరిలో నిర్మాణ పనులను ప్రారంభించారు. కానీ పనులు ప్రారంభించి ఏడాది కావస్తున్నా పనులు మాత్రం పిల్లర్ల వరకే అయ్యాయి. నిధులు రూ. 7.21 కోట్లు కేటాయించిన పనులు మాత్రం రూ. 2 కోట్ల వరకు మాత్రమే అయ్యాయి. పనుల్లో వేగం మాత్రం పెరగడం లేదు. ఇకనైనా బల్దియా అధికారులు నిర్మాణ పనులపై దృష్టి సారించి, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలి



లోన్‌ద్వారా మంజూరు చేసిన కారును అందజేస్తున్న చైర్మన్

వేల్పూర్: తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అందించే సేవలను ఉపయోగించు కోవాలని బ్యాంక్ చైర్మన్ శోభ పేర్కొన్నారు. మండలంలోని రామన్నపేట్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ద్వారా మంజూరైన కారును లబ్ధిదారునికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ద్వారా గృహ నిర్మాణం, గోల్డ్‌రుణాలు, డిపాజిట్ స్కీమ్స్ ఇతర రుణాలు సులభంగా మంజూరు అవుతాయని చెప్పారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ రామారావు, బ్రాంచ్ మేనేజర్ చంద్రకాంత్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

రెంజల్/ వేల్పూర్/ ఆర్మూర్ టౌన్/ నందిపేట్: భారత రాజ్యాంగ రచయిత అంబేడ్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానిస్తు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తు ఆయన దిష్టి బొమ్మను రెంజల్ మండలంలోని సాటపూర్ చౌరస్తాలో మండల మాల మహానాడు నాయకులు గురువారం దహనం చేశారు. కార్యక్రమంలో కిరణ్, అబ్బోల్ల శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు. అంబేడ్కర్‌ను అవమానించారని ఆరోపిస్తూ వేల్పూర్ మండలం పడగల్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను ఎస్సీ వర్గ నాయకులు దహనం చేశారు. అమిత్‌షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని, బేషరతుగా అమిత్‌షా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.



సాటాపూర్‌లో కేంద్ర మంత్రి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

కేంద్రహోం మంత్రి అమిత్‌షా అంబేడ్కర్‌పై అహంకారపు మాటలను మానుకోవాలని మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భూమన్న అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద మాదిగ సంఘాలు, ఉపకులాల సంఘాల సభ్యులు అంబేడ్కర్ చిత్ర పటంతో అమిత్‌షా చేసిన వాఖ్యలపై నిరసన తెలిపారు. కార్యక్రమంలో మోతె భూమన్న, దేవయ్య, ఎర్రళ్ల మల్కన్న, సాయన్న, పోషన్న, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ సమావేశంలో అంబేడ్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిషా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా నందిపేట మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో వెల్మల్ రాజన్న, బొర్రొళ్ల సురేశ్, సుంకరి నాగరాజ్, ఎర్రటి మోహన్, బుడ్డ శివ, ఆనంద్, సందీప్, చిన్నయ్య, కళ్యాణ్, బంటి తదితరులు పాల్గొన్నారు.



పడగల్‌లో..



ఆర్మూర్‌లో నిరసన తెలుపుతున్న సభ్యులు



నందిపేటలో నిరసన తెలుపుతున్న సభ్యులు

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

ఆర్మూర్‌టౌన్ : విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని బాలుర పాఠశాల కాంప్లెక్స్ ప్రధానపాధ్యాయుడు లక్ష్మీనర్సయ్య అన్నారు. పట్టణంలోని జెడ్పీ ఉన్నత బాలుర పాఠశాలలో ఆర్మూర్, బాల్కొండ మండలాల హిందీ భాషా ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఆరో తరగతి, పదోతరగతి విద్యార్థులకు హిందీలో రాయడం చదవడం వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సమావేశంలో హిందీ ఉపాధ్యాయులు తమ అభిప్రాయాలు, అనుభవాలను పంచుకున్నారు. అనంతరం హిందీ ఉపాధ్యాయుడు సుదర్శన్‌ను సన్మానించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనవరి 1న మడిగెల కేటాయింపు

ఆర్మూర్ : పట్టణంలోని రైతు బజార్‌లో నూతనంగా నిర్మించిన మడిగెలకు జనవరి 1 నుంచి కిరాయిదారులకు కేటాయిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య అన్నారు. నూతనంగా నిర్మించిన ఈ మడిగెలకు ఇటీవల టెండర్ నిర్వహించగా పలువురు మడిగెలు తీసుకున్నారు. నూతన సంవత్సరంలో జనవరి 1నుంచి మడిగెలను కేటాయిస్తామని ఆమె పేర్కొన్నారు. లబ్ధిదారులు మడిగెలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. రైతు బజార్‌లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తున్నామని, ప్లాస్టిక్‌కు బదులుగా జ్యూట్, బట్ట సంచులను వాడాలని సూచించారు. ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ రాజు, డీఈ భూమేశ్వర్ తదితరులు ఉన్నారు.



మడిగెలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

ఖాతాదారులకు సత్వర సేవలు

నందిపేట్: ఎస్‌బీఐ ద్వారా ఖాతాదారులకు సత్వర సేవలను అందిస్తున్నామని డిప్యూటీ జనరల్ మేనేజర్ బిజయ్ కుమార్ సాహూ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎస్‌బీఐ నూతన బ్రాంచ్‌ను శ్రీ కేదారీశ్వర ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగిరాములు మహరాజ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకులో అందుబాటులో ఉన్న సేవలు, ఖాతాదారులకు అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ మహేశ్వర్ కోలేటి, బ్రాంచ్ మేనేజర్ శ్రీదొరబాబు, సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీజీఎం బిజయ్ కుమార్

పాఠశాల పరిశీలన



పెర్కిట్: పెర్కిట్‌లోని మహాత్మ జ్యోతిబా పులే పాఠశాలను మున్సిపల్ కమిషనర్ రాజు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ పెరిగిన కాస్మోటిక్ చార్జీలు, డైట్ మెనూ గురించి విద్యార్థులను అడిగి అభిప్రాయలు తెలుసుకున్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని భవిష్యతుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. పాఠశాల పరిసరాలను, వంటశాలను తనిఖీ చేశారు. కమిషనర్ వెంట శానిటరి ఇన్‌స్పెక్టర్ గజానంద్, ఈఈ పూర్ణమౌళి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన

బోధన్‌టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు షీటీంపై బోధన్ డివిజన్ షీ టీం సభ్యులు గురువారం అవగాహన కల్పించారు. మహిళల కోసం ప్రభుత్వం అనేక చట్టాలను తీసుకొస్తోందని షీం టీం ప్రతినిధులు విజయ్, సుజాత విద్యార్థులకు వివరించారు. టీ-సేఫ్‌యాప్, డయల్-100, గుడ్ టచ్-బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 – మిస్‌యూ (తెలుగు) - 11.00, 7.30, 10.20 పని (తెలుగు) -1.50, ఫియర్- 4.55

స్క్రీన్-2 – పుష్ప-2 (తెలుగు) - 10.15 2.20 6.25 10.30

స్క్రీన్-4 – పుష్ప-2 (తెలుగు) -1.20 5.25 9.30

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 పుష్ప-2(తెలుగు)-1.30,7.00

స్క్రీన్-2 పుష్ప-2-11.00,4.30, 10.00

స్క్రీన్-3 మిస్‌యూ(తెలుగు)-10.40,1.20, 7.50,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 పుష్ప-2(తెలుగు)-10.00,2.05, 6.10,10.15

స్క్రీన్-2 ఫియర్(తెలుగు)-11.45, మిస్‌యూ(తెలుగు)-2.20, పుష్ప-2 (తెలుగు)-5.10,9.15

స్క్రీన్-3 ప్రణయ గోదారి(తెలుగు)-11.10, పుష్ప-2(హిందీ)- 2.20 6.25 10.30

స్క్రీన్-4 పుష్ప-2(హిందీ)-10.00, పని(తెలుగు) -2.05, మిస్‌యూ-5.10 10.35, ఫియర్(తెలుగు)- 10.35

లలితామహల్ మిస్‌యూ (తెలుగు)

దేవి పని(తెలుగు)

నటరాజ్ పుష్ప-2 (హిందీ)

విజయ్ పుష్ప-2 (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్స్‌డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,200	వెండి(కిలో)	94,200
22 క్యారెట్స్	73,075		

– నిజామాబాద్ బిజినెస్

మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టు



ఆర్మూర్‌లో నాయకులను అరెస్టు చేసిన పోలీసులు



కోటగిరిలో..

సాక్షి నెట్‌వర్క్: సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో తలపెట్టిన అసెంబ్లీ ముట్టడికి తరలి వెళ్తున్న మాల మహానాడు నాయకులను పోలీసులు గురువారం ముందస్తు అరెస్ట్ చేసి పీఎస్‌లకు తరలించారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని మాలమహానాడు నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యంగబద్ధంగా జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని మాలమహానాడు నాయకులు అన్నారు.



నవీపేటలో..



బోధన్‌లో..



నందిపేటలో..



ఎడపల్లిలో..

సమ్మెకు ఉపాధ్యాయుల మద్దతు

వేల్పూర్: తమ సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని రెండు వారాల నుంచి సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులకు మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులు మద్దతు పలికారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఎస్ఎస్ఏ ఉద్యోగులకు వారు మద్దతు ప్రకటించారు.



మద్దుతు తెలుపుతున్న ఉపాధ్యాయులు

శ్రీరామ పాదుకలను దర్శించుకున్న భక్తులు



నిజామాబాద్ రూరల్: రామదాసి రామదీక్ష గురుపీఠం, చిలుకూరు హైదరాబాద్ వ్యాస్తవ్యుడు సురేశ్ ఆత్మరాం మహరాజ్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ నుంచి జిల్లా కేంద్రానికి శ్రీరాముని బంగారు పాదుకలు చేరుకున్నాయి. ఈ సందర్భంగా కంఠేశ్వర్‌లోని శ్రీరామగార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో స్వామి వారి పాదుకలను ఉంచారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ముక్క దేవేందర్ గుప్తా పద్మావతి దంపతులు, వీహెచ్‌పీ జిల్లా సహకార దర్శి ధాత్రిక రమేశ్, ప్రసన్నకుమార్, శాంత, భక్తులు పాదుకలను దర్శించుకున్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆర్మూర్ సి. ప్రభాకర్ ACO : 9010585333
నిజామాబాద్ అర్బన్ & రూరల్ జి. రాంనాథ్ : 9849180084
బాల్కొండ ప్రదీప్ : 7893150102
బోధన్ ఎ.శివ : 9848956776
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899